రాస్తారోకో చేస్తున్న సిపిఎం నాయకులు, స్థానికులు

రిషిత స్కూల్ వద్ద బ్రిడ్జి నిర్మించేంత వరకూ పోరాటం

కూలిన భరోసా...!

◆ అనర్హత పేరుతో పింఛన్ల తొలగింపు
◆ జిల్లాలో 21 శాతం మందికి తాఖీదులు

◆ వికలాంగుల ఆవేదన 'అనంత'ం
◆ ఎవరిని కదిలించినా కన్నీటి పర్యవంతం

ప్రజాశక్తి -అనంతపురం ప్రతినిధి

నడవలేని స్థితిల్లో ఏ పనీ చేసుకోలేక ప్రభుత్వం ఇచ్చే పింఛన్‌తో జీవనాన్ని సాగిస్తున్న వికలాంగులపై ప్రభుత్వం కక్షగట్టింది. అంగవైకల్యంతో ఇబ్బందులు పడుతున్న వికలాంగుల పింఛన్ భరోసాపై దెబ్బకొట్టింది. గత వారం రోజులుగా అనర్హుల పేరుతో అధికారులు వారికి తాఖీదులు ఇస్తున్నారు. ఇవి అందుకున్న వికలాంగులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే వైకల్యంతో సాధారణ మనుషుల్లాగా జీవించలేని వారి కోసమంటూ ప్రభుత్వమిస్తున్న సహాయంతో ఎంతోకొంత భరోసా, ఇళ్లలో ఆదరణ ఉంటోంది. ప్రభుత్వం ఒక్కసారిగా అనర్హులంటూ ఇచ్చిన తాకీదులతో వారిలో గుబులు మొదలైంది. పుట్టుకతోనే కాళ్లు లేకుండా నడవడం కూడా ఇబ్బందికరంగానున్న తాము ఏ రకంగా అనర్హులమయ్యామో తెలియక అయోమయంలో పడ్డారు. వచ్చే నెల నుంచి పింఛను అందదేమోనన్న భయంతో కార్యాలయాల వద్దకు పరుగులు తీస్తున్నారు. వారి ఆవేదన బాధను పట్టించుకునే వారు లేక రోడ్డెక్కి నిరసనలకు దిగుతున్నారు.

21 శాతం అనర్హులంటూ నోటీసులు

అనంతపురం జిల్లాలో 45,394 మంది ఎన్టీఆర్ భరోసా కింద వికలాంగుల పింఛను పొందుతున్నారు. ఇందులో ఇప్పుడు తనిఖీల తరువాత 9601 మందిని అనర్హులుగా నిర్ధారించారు. మొత్తంలో 21 శాతం మందికి అనర్హులుగా చూపిస్తున్నారు. ఇందులో ఒక్క అనంతపురం నగరంలోనే 3701 మంది పింఛనుదారులుంటే 1008 మంది అనర్హులుగా తేల్చారు. అంటే 27 శాతం మంది అనర్హుల జాబితాలో చేరారు. వీరిలో పూర్తిగా వైకల్యం కలిగిన వారు చాలా మంది ఉన్నారు. కదల్లేని స్థితిలో ఉన్న వారున్నారు. అటువంటి వారిని తీసుకుని కుటుంబ సభ్యులు నేరుగా అనంతపురం నగర పాలక సంస్థ కార్యాలయం వద్దకే వస్తున్నారు. కాని వారిగోడు పట్టించుకునే వారు లేకుండాపోతున్నారు.

అర్హతుంటే అప్పీలుకు వెళ్లవచ్చు

గ్రామీణాభివృద్ధి శాఖ ప్రకటన

వికలాంగ పింఛన్ తీసుకునేందుకు అర్హతుంటే ఆందోళన చెందాల్సిన పనిలేదని, మరోసారి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశముందని గ్రామీణాభివృద్ధి శాఖ ప్రకటన విడుదల చేసింది. పింఛను రద్దు, లేదా మార్పు నోటీసులు అందుకున్న వారు ఏదైనా సమస్య ఉంటే అప్పీలు గ్రామీణ ప్రాంతాల్లో అయితే ఎంపిడిఒ, మున్సిపాలిటీల్లో అయితే కమిషనర్‌కు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఆధార్‌కార్డు, పింఛను రద్దు నోటీసు, సదరం సర్టిఫికేట్ పాతది, కొత్తది తీసుకుని అప్పీలు చేసుకోవాలని తెలిపారు. 40 శాతం కంటే తక్కువ వైకల్యముండి 60 సంవత్సరాల్లోపు వయసున్న పింఛన్లను ఇప్పటి వరకు తొలగించినట్టు ప్రకటించారు. 40 శాతం కన్నా తక్కువ ఉండి 60 సంవత్సరాల వయసుంటే దాన్ని వృద్ధాప్య పింఛనుగా మార్చినట్టు పేర్కొన్నారు 18 సంవత్సరాల్లోపు ఉండి అంగవైకల్యముంటే వాటిని కొనసాగిస్తున్నట్టు వివరించారు.

అనంతపురం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న వికలాంగులు

పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించిన వికలాంగుని ఒంటిపై నీళ్లు చల్లి కాపాడుతున్న తోటి వికలాంగులు

కోతలపై కన్నెర్ర..!

◆ అనంత కలెక్టరేట్ వద్ద వికలాంగుల ఆందోళన
◆ పెట్రోల్‌పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసిన వికలాంగుడు

పింఛన్లలో కోతలపై వికలాంగులు కన్నెర్ర చేశారు. తొలగించిన పింఛన్లు అన్నింటినీ వెంటనే యథావిధిగా పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ అనంతపురం కలెక్టరేట్ వద్ద వికలాంగులు గురువారం ఉదయం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. దివ్యాంగుల జెఎసి ఆధ్వర్యం చేపట్టిన ఈ నిరసనలో పెద్ద సంఖ్యలో వికలాంగులు పాల్గొన్నారు. కలెక్టరొచ్చి తమ పింఛన్లు తొలగించమని స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు తిరిగి వెళ్లమంటూ కలెక్టరేట్ ప్రధాన ద్వారం వద్ద బైఠాయించారు. ఆందోళన జరుగుతుండగా కళ్యాణదుర్గం ప్రాంతానికి చెందిన ఉదీప్ సింహా అనే వికలాంగుడు ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నంకు ప్రయత్నించాడు. పక్కనే ఉన్న తోటి మిత్రులు, పోలీసులు అడ్డుకుని ఆయన ఒంటిపై నీళ్లు పోసి అడ్డుకున్నారు. ఆందోళన చేస్తున్న వారి వద్దకు కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ రాగానే వికలాంగులు తమ నోటికాడి కూడు లాగేయొద్దు సార్ అంటూ కాళ్ల మీద పడి వేడుకున్నారు. కలెక్టర్ స్పందిస్తూ అర్హులు ఎవరికీ అన్యాయం జరగకుండా అందరికీ పింఛన్ అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

గాండ్లపెంట మండలంలో వికలాంగుడు ఆత్మహత్యాయత్నం

గాండ్లపెంట : అధికారులు అనర్హత నోటీసు ఇవ్వడంతో తనకు ఇక పింఛన్ రాదేమో అన్న ఆందోళనతో శ్రీ సత్యసాయి జిల్లా గాండ్లపెంట మండలం పల్లెవాండ్లపల్లి గ్రామానికి చెందిన బి.నాగార్జున అనే వికలాంగుడు గురువారం ఆత్మహత్యకు యత్నించాడు. పింఛన్‌పైనా ఆధారపడి జీవిస్తున్న ఆయన అధికారులు ఇచ్చిన నోటీసుతో ఆందోళనకు గురై ఇంట్లో పురుగులు మందు తాగాడు. వెంటనే గుర్తించిన కుటుంబ సభ్యులు అతన్ని చికిత్స నిమిత్తం కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి
4వ రోజు రాస్తారోకోతో నిరసన

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

నీలిమా సర్కిల్ నుంచి తపోవనం వెళ్తే దారిలో రిషిత పబ్లిక్ స్కూల్ వద్ద బ్రిడ్జి నిర్మించేంత వరకూ పోరాటాలు చేస్తూనే ఉంటామని సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి హెచ్చరించారు. సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని రిషిత పబ్లిక్ స్కూల్ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం 4వరోజుకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు వలి అధ్యక్షతన దాదాపు మూడు గంటల పాటు మండుటెండలో రాస్తారోకో చేశారు. విషయం తెలుసుకున్న త్రీటౌన్ సీఐ శాంతిలాల్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వాహనాలను దారి మళ్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని నీలిమా సర్కిల్ నుంచి తపోవనం వెళ్తే దారిలో బ్రిడ్జి నిర్మించాలని, రోడ్లు మరమ్మతులు చేయాలని, నడిమివంకకు రక్షణ గోడ నిర్మించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా ఆందోళన చేస్తున్నా అటు ప్రజాప్రతినిధులుగానీ, ఇటు అధికారులుగానీ పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. రిషిత పబ్లిక్ స్కూల్ వద్ద చిన్న బ్రిడ్జి చాలా ప్రమాదకరంగా ఉందన్నారు. ఇక్కడ రక్షణ గోడలు లేకపోవడంతో ప్రజలు, వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. ఈ విషయంపై అధికార యంత్రాంగానికి విన్నవించినా ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి ప్రస్తుత ప్రజాప్రతినిధులు ఎన్నికల ముందు హామీ ఇచ్చారన్నారు. అయితే అధికారంలోకి వచ్చాక విస్మరించారన్నారు. కాంట్రాక్టర్‌కు వర్కులు కేటాయించినప్పటికీ పనులు ప్రారంభించక ముందే కమీషన్లు ఇవ్వాలంటే ప్రజాప్రతినిధులు అధికారులు ఒత్తిడి తేవడం విడ్డూరంగా ఉందన్నారు. ఏ కాంట్రాక్టర్ అయినా చేసిన పనిలో బిల్లులు వచ్చాక ఏదైనా ఇచ్చే ఆస్కారం ఉంటుందని, పనులు చేయకముందే కమీషన్లు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు వలి, వెంకటనారాయణ మాట్లాడుతూ రిషిత పాఠశాల వద్ద బ్రిడ్జి, నీలిమా సర్కిల్ నుంచి తపోవనం వరకూ రోడ్డు, నడిమివంకకు రక్షణ గోడ నిర్మిస్తారో.. లేదో తొలత చెప్పాలని స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేవారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ మాట్లాడుతూ ఈ రోడ్డులో నిత్యం పాఠశాలల విద్యార్థులు వస్తూ పోతుంటారన్నారు. వారందరూ రోడ్లు అధ్వానంగా ఉండటంతో ప్రమాదాలు బారిన పడుతున్నారన్నారు. అనంతరం 3వ పట్టణ సిఐ శాంతిలాల్ సూచన మేరకు నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నరసింహులు నిరసనకారుల వద్దకు వచ్చి చర్చించారు. బ్రిడ్జి నిర్మాణంతోపాటు నడివివంకకు రక్షణ గోడ, రోడ్డు మరమ్మతులకు కంబైన్డ్‌గా టెండర్ నిధులు మంజూరయ్యాయని, వినాయక చవితి పండుగ తర్వాత రోడ్ల మరమ్మతులు ప్రారంభిస్తారని హామీ ఇచ్చారు. అయితే రూ.2కోట్లు వెచ్చించి తొలుత బ్రిడ్జి నిర్మించిన తర్వాత రోడ్ల మరమ్మతులు, నడిమివంకకు రక్షణ గోడ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని పట్టుబట్టారు. ఇందుకు స్పందించిన ఇఇ ఎమ్మెల్యే దగ్గుపాటితో చర్చించి త్వరలోనే కార్యాచరణ చేయబడతామని హామీ ఇచ్చారు. దీనిపై సిపిఎం నాయకులు మాట్లాడుతూ హామీలు ఇచ్చినట్లుగా తక్షణమే పనులు ప్రారంభించాలన్నారు. ఖచ్చితమైన కార్యచరణ ప్రకటించేంత వరకూ పోరాటం ఆగదన్నారు. అంతేగాకుండా వచ్చే సోమవారం మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర నాయకులు రాజు, ఇర్ఫాన్, ఎర్రి స్వామి, ఎస్ఎఫ్ఐ నాయకులు గిరి, భీమేష్, మున్సిపల్ యూనియన్ వరలక్ష్మి,, తదితరులు పాల్గొన్నారు.

డీలర్లు అక్రమాలకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండల పరిధిలోని డీలర్లు రేషన్‌తోపాటు నిత్యావసరాల పంపిణీల అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని తహశీల్దార్ మునివేలు హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో సిఎస్‌డిటి అధ్యక్షతన డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలోని కొంతమంది డీలర్లు రేషన్‌తోపాటు చక్కె, రాగులు, జొన్నల పంపిణీలో అక్రమాలకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అంతేగాకుండా తూకాలు తక్కువ వేస్తున్నారని ఫిర్యాదు వస్తున్నాయన్నారు. అలాంటి వారు తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న విసి హెచ్.సుదర్శన రావు

దశదిశిలా జెఎన్‌టియు ఖ్యాతి

వైస్ ఛాన్సలర్ హెచ్.సుదర్శన రావు

ప్రజాశక్తి-అనంతపురం

అత్యుత్తమ విద్యా బోధన అందించి ఎందరినో ఉన్నత శిఖరాలకు చేర్చిన జెన్‌టియు విశ్వవిద్యాలయం కీర్తి దశదిశలా వ్యాపించిందని వైస్ ఛాన్సలర్ హెచ్.సుదర్శనరావు తెలియజేశారు. జెఎన్‌టియు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాన్ఫరెన్స్ హాలులో రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య, ఓఎస్‌డి టూ వీసీ ఎన్.దేవన్నతో కలిసి డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, వైస్ ప్రిన్సిపాళ్లు, విభాగ ఆధిపతులు, కోఆర్డినేటర్లు, భోధన, భోధనేతర సిబ్బందితో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ జెఎన్‌టియు అభివద్ధిలో చాలా మంది కృషి ఉన్నారన్నారు. గత అభివృద్ధి స్ఫూర్తితో రానున్న రోజుల్లో యూనివర్సిటీ మరింత అభివృద్ధి చెందేలా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. రిజిస్ట్రార్ కృష్ణయ్య మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులు, సిబ్బంది జెఎన్‌టియు అభివృద్ధిలో భాగస్వాములుగా నిలిచారన్నారు. అందరి సహకారంతో యూనివర్సిటీని మరింత ముందుకు తిసుకేళ్లేలా కృషి చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు పిఆర్.భానుమూర్తి, పరీక్షలు విభాగం డైరెక్టర్ నాగ ప్రసాద్ నాయుడు, బి.దుర్గా ప్రసాద్, బి.ఈశ్వర్ రెడ్డి, వైశాలి ఘోర్పడే, ఆర్.కిరణ్మయి, పి.సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు అండగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం టౌన్



ఎన్‌జిఒ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలిపారు. కళ్యాణదుర్గంలో నూతనంగా నిర్మించిన ఎపి ఎన్‌జిఒ భవనాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాధవ అధ్యక్షతన ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగులకు సరైన సమయంలోనే ప్రభుత్వం వేతనాలు ఇస్తోందన్నారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు అండగా ఉన్నారన్నారు. న్యాయపరంగా రావాల్సిన బకాయిలు, గ్రాట్యూటీలు తప్పకుండా అందుతాయన్నారు. గత ఎన్నికల్లో ఉద్యోగులు కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచిన విషయాన్ని మరిచిపోలేమన్నారు. ఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్ మాట్లాడుతూ 12లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల డిమాండ్ల సాధనకై ఉద్యమ కార్యచరణ చేస్తామన్నారు. వివిధ రూపాల్లో ఉద్యోగులకు రూ.30వేలకోట్లు బకాయిలు రావాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ కార్యదర్శి పాతిరెడ్డి, ఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, కార్యదర్శి చంద్రమోహన్, నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు చెన్నారెడ్డి, కెవి రమణ, యార్డు ఛైర్మన్ లక్ష్మీదేవి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, టిడిపి నాయకులు, ఎన్‌జిఒలు పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్' హిట్టర్ సిఎం చంద్రన్న

ఎమ్మెల్యే పరిటాల సునీత

ప్రజాశక్తి-ఆత్మకూరు

మహిళల ఉచిత బస్సులో ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ

ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పొందుపరిచిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసిన మా సిఎం చంద్రన్న హిట్టర్‌గా నిలిచారని ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. బుధవారం మండల పరిధిలోని గొరిదిండ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లోవోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నట్టు రైతులు తన దృష్టికి తీసుకురావడంతో విద్యుత్ ఉపకేంద్రాన్ని మంజూరు చేసినట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో రైతులకు ఏమాత్రం ఉపయోగకరమైన పనులు చేయలేదని విమర్శించారు. ముఖ్యంగా స్థానిక మాజీ ఎమ్మెల్యే ధనార్జనే ధ్యేయంగా పని చేశారని ఆరోపించారు. ఇకపోతే తాము అధికారంలోకి వచ్చాక ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేశామన్నారు. ముఖ్యంగా ఇటీవల ప్రారంభించిన స్త్రీశక్తి పథకానికి మహిళల నుంచి అపూర్వ స్పందన వస్తోందన్నారు. అనంతరం విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూదానం చేసిన పోతన్న, కుమారులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఇ శేఖర్, డిప్యూటీ ఇంజనీర్లు రవిశంకర్, రంగస్వామి, అసిస్టెంట్ విద్యుత్ శాఖ ఇంజనీర్లు దాస్, నాగరాజు, ఎపిఎం పద్మావతి, టిడిపి మండల ఇన్‌ఛార్జి ధర్మవరపు బాలాజీ, మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, టిడిపి నాయకులు అనిల్‌చౌదరి, సునీల్‌చౌదరి, రాప్తాడు మార్కెట్ యార్డు డైరెక్టర్లు రఘునాథ్‌రెడ్డి, బాలానాయక్, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, నాయకులు నరసింహచౌదరి, కుళ్లాయప్ప, కృష్ణమోహన్‌చౌదరి, వేణుగోపాల్, సూర్యనారాయణ, చికెన్ వలి పాల్గొన్నారు.

ఇంటింటి చెత్త సేకరణ పరిశీలన

నార్పల : మండల పరిధిలోని గూగూడు గ్రామంలో గురువారం ఉదయం చేపట్టిన ఇంటింటి చెత్త సేకరణను జెడ్పీ డిప్యూటీ సిఇఒ వెంకటసుబ్బయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం అన్నారు. కావున ప్రతిఒక్కరూ చెత్తను ఎక్కడంటే అక్కడ వేయకుండా మీ ఇళ్ల వద్దకు వచ్చే చెత్త బండ్లకే ఇవ్వాలన్నారు. అలాగే బహిరంగ మల విసర్జన చేయకుండా ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడి నుంచి మండల పరిధిలోని చామలూరులో ఉన్న చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ శైలజారాణి, సర్పంచు రమణకుమారి శివయ్య, పంచాయతీ కార్యదర్శి కీర్తన, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన

అనంతపురం : శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని మహిళా హాస్టల్‌లో గురువారం యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాగింగ్ వల్ల కలిగే అనార్థాలపై ఉపకులపతి బి. అనిత, రిజిస్ట్రార్ రమేష్‌బాబు, తదితరులు విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్, సైన్స్ కళాశాలల ప్రిన్సిపాల్ ఆంజనేయులు, పిఆర్ఒ కె.రామగోపాల్, విద్యార్థినులు పాల్గొన్నారు.

ర్యాలీగా కలెక్టరేట్‌కు వెళ్తున్న సిఐటియు నాయకులు, కార్మికులు

ఆసుపత్రి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు నగర కార్యదర్శి ముర్తుజ-కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంతపురం సర్వజన ఆసుపత్రిలోపాటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నగర కార్యదర్శి ముర్తుజ డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న కార్మికులతో కలిసి నగరంలోని సంగమేష్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకూ ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ సూపరింటెండెంట్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులో పని చేస్తే కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. దాదాపు 20 ఏళ్ల నుంచి కాంట్రాక్ట్ కార్మికులుగా పని చేస్తున్నప్పటికీ కనీస వేతనం, ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేయడం లేదన్నారు. కాంట్రాక్టర్ రమేష్‌గౌడ్ ఆరేళ్ల నుంచి వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారన్నారు. జీవో ప్రకారం రూ.18,500 ఇవ్వాల్సి ఉండగా రూ.11,700 మాత్రమే ఇస్తున్నారన్నారు. పిఎఫ్ కట్ అయినప్పటికీ అకౌంట్లో జమకావడం లేదన్నారు. ఇక డ్రస్సులు, పరికరాలు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సర్వజనతోపాటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు, నగర కోశాధికారి శ్రీనివాసులు, ఆజాం, ఆదినారాయణ, లక్ష్మీనారాయణ, వందమందికి పైగా కార్మికులు పాల్గొన్నారు.

గణేష్ విగ్రహాల ఏర్పాటుకు సులువుగా అనుమతులు

అనంతపురం కలెక్టరేట్ : వినాయక చవితిని పురస్కరించుకుని నగరంలో వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సులువుగా అనుమతులు ఇవ్వాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పోలీసులకు సూచించారు. నగరంలో వినాయక మండపాల వద్ద ఆయా నిర్వాహకులు రూ.లక్షలు ఖర్చు చేసి అలంకరణలు చేసుకుంటారన్నారు. వినాయక ప్రతిమల అనుమతుల విషయంలో ఎలాంటి ఆటంకాలు సృష్టించొద్దన్నారు. కొత్తగా ఏర్పాటు చేసే ప్రతిమల విషయంలో కాస్త పట్టువిడుపులు ప్రదర్శించాలని విజ్ఞప్తి చేశారు..

24న రక్తదాన శిబిరం

రాయదుర్గం : పట్టణంలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, సమాజ సేవ ఆధ్వర్యంలో ఈనెల 21వతేదీన మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు విద్యాలయ సంచాలకులు బికె యోగేశ్వరి తెలిపారు. ఈమేరకు గురువారం ఇందుకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు.

5న స్టాండింగ్ కమిటీ ఎన్నికలు

అనంతపురం కార్పొరేషన్ : అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు వచ్చేనెల 5వతేదీన నిర్వహించేందుకు కమిషనర్ బాలస్వామి గురువారం ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. శుక్రవారం నుంచి ఈనెల 28వతేదీ వరకు నామినేషన్ స్వీకరిస్తారు. 8వ తేదీ నామినేషన్ పత్రాల స్వీకరణ, 29న పరిశీలన ఉంటుందన్నారు. అర్హత పొందిన నామినేషన్ల జాబితాను 29వ తేదీ సాయంకాలం 3 గంటలకు ప్రచురించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 1వతేదీన నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందన్నారు. పోటీ చేసే అభ్యర్థుల జాబితాను సెప్టెంబర్ 1వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ప్రచురించనున్నట్లు తెలిపారు. 5వతేదీన పోలింగ్ నిర్వహించి అదేరోజు మధ్యాహ్నం మూడు గంటలకు ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. సాయంకాలం మూడు గంటల తర్వాత స్టాండింగ్ కమిటీ ఎన్నికల ఫలితాలు ప్రకటిస్తారని తెలిపారు.

అటవీశాఖ అధికారుల నిరసన

అనంతపురం : శ్రీశైలం చెక్‌పోస్టు వద్ద అటవీ అధికారులపై ఎమ్మెల్యే దాడి చేయడాన్ని నిరసిస్తూ అనంతపురంలోని కార్యాలయం ముందు అటవీశాఖ అధికారులు గురువారం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎపి జూనియర్ ఫారెస్ట్ అసోసియేషన్ అనంతపురం యూనిట్ అధ్యక్షులు మల్లికార్జున, ఉపాధ్యక్షులు మారెప్ప మాట్లాడుతూ ఘటన జరిగిన వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి అక్కులప్ప, జాయింట్ సెక్రటరీ నీలవేణి, ట్రెజరర్ సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

క్వినోఫిసిస్, ఎస్‌కెయు అవగాహన ఒప్పందం



ఒప్పందం చేసుకుంటున్న ప్రతినిధులు

అనంతపురం : శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, క్వినోఫిసిస్ ప్రయివేట్ లిమిటెడ్ మధ్య క్వాంటం పరిశోధన, ఆవిష్కరణకు గురువారం అవగాహన ఒప్పందం కుదిరింది. ఈమేరకు ఎస్‌కెయు రిజిస్ట్రార్ రమేష్‌బాబు, క్వినోఫిసిస్ ప్రయివేటు లిమిటెడ్ వ్యవస్థాపకులు, సిఇఒ చీఫ్ సైంటిస్ట్ వల్లూరి మహేశ్వరరావు ఎంఒయులపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వల్లూరి మహేశ్వరరావు 'క్వాంటం కంప్యూటింగ్, క్వాంటం కమ్యూనికేషన్, క్వాంటం ఇంటర్నెట్: ది ఫ్యూచర్ ఆఫ్ క్వాంటం' అనే శీర్షికతో ముఖ్యోపన్యాసం అందించారు. ఈ కార్యక్రమంలో విసి బి.అనిత, చీఫ్ పాట్రన్ ఆచూ జి.వెంకటనాయుడు, రిజిస్ట్రార్ జి.అంజనేయులు, ఆర్ట్స్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.రామచంద్ర, ఇంజనీరింగ్, టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ జి.శోభలత, డీన్ ఆఫ్ రీసెర్చ్, డెవలప్‌మెంట్, పిఆర్ఒ కె.రామగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన

అనంతపురం : ఆలమూరు రోడ్డులో ఉన్న ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో రోడ్డు భద్రతపై గురువారం అవగాహ కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ డి.శ్రీనివాసులు హెల్మెట్, సీటు బెల్టు పెట్టుకోవడం వల్ల ఉపయోగాలు, రోడ్డు దాటేటప్పుడు పాటించాల్సిన నియమాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ప్రైమ్ జోనల్ ఇన్‌ఛార్జి ఎం.శివకుమార్, డీన్ కె.రాధాకృష్ణ, ఎజిఎం సి.జగన్‌మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వై.లక్ష్మీదేవి, కళాశాల ప్రిన్సిపాల్ డి.నిర్మల, వైస్ ప్రిన్సిపాల్ కె.రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు కనీస వేతనాలు ఇవ్వాలి

సిఐటియు ఆధ్వర్యంలో నిరసనలు

ప్రజాశక్తి-రాయదుర్గం

రాష్ట్రవ్యాప్తంగా ఐసిడిఎస్ ప్రాజెక్టులో పని చేస్తున్న అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనాలను పెంచాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున డిమాండ్ చేశారు. గురువారం అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ దేశవ్యాప్తంగా తలపెట్టిన బ్లాక్‌డే సందర్భంగా రాయదుర్గం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు నల్లచీరలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు ఇబ్బందిగా ఉన్న ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను రద్దు చేయాలని, కనీస వేతనాలు పెంచాలని, ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. గ్రాట్యుటీ జీవోలో ఉన్న తప్పిదాలను సరిచేయాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు గోవిందమ్మ, మేరీ, రాయదుర్గం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సెక్టార్ లీడర్లు, అంగన్వాడీలు, సహాయకులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం టౌన్ : సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ చేపట్టిన నిరసనలు హోరెత్తాయి. గురువారం నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో మానవహారాలు, అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ జిల్లా అధ్యక్షురాలు శకుంతలమ్మ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు వేతనాలను పెంచాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, గ్రాట్యూటీ జీవోలో మార్పు చేయాలని డిమాండ్ చేశారు. కళ్యాణదుర్గం అంబేద్కర్ సర్కిల్‌లో చేపట్టిన నిరసనలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుత్‌ప్రసాద్, ప్రాజెక్టు కార్యదర్శి పాతక్క, సెక్టర్ లీడర్లు వన్నూరమ్మ, శకుంతల, సువర్ణ, వెంకటలక్ష్మి, రాధ, తదితరులు పాల్గొన్నారు.

అలాగే శెట్టూరు మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో మానవహారం ఏర్పడి ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శకుంతలమ్మ, మండల లీడర్లు అపర్ణ, ద్రాక్షాయిని, సెక్టర్ లీడర్లు పార్వతి, సరస్వతి వివిధ గ్రామాల అంగన్‌వాడీల కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు ఆందోళన చేశారు. ఇందులో భాగంగా ప్రాజెక్టు అధ్యక్షురాలు కేతిరమ్మ, బ్రహ్మసముద్రం సెక్టార్ లీడర్లు సుజాత, సత్యమ్మ, వేపులపర్తి సెక్టార్ లీడర్లు అనిత, సంతోషమ్మ, త్రివేణి, ఎర్రమ్మ, వెంకటమ్మ తదితరులు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

కంబదూరులో మండల కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు నిరసన తెలిపారు. అనంతరం ఐసిడిఎస్ ప్రాజెక్టు సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కంబదూరు ప్రాజెక్టు యూనియన్ అధ్యక్షురాలు విజయనిర్మల, మండల లీడర్లు సువర్ణ, నిర్మల, నాగమ్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

డి.హీరేహాళ్ : మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై అంగన్వాడీలు మానవహారంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు లోకేష్, సెక్టార్ లీడర్లు రుబీనా, అనురాధ, అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

నార్పల : రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల పరిధిలోని అంగన్వాడీలు నల్లచీరలు ధరించి గురువారం మండల కేంద్రంలో నిరసన తెలిపారు. ఇందులో భాగంగా మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యదర్శి డి.శ్రీదేవి, అంగన్వాడీ కార్యకర్తలు, మినీవర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : మండల కేంద్రంలో అంగన్వాడీలు గురువారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సెక్టార్ లీడర్లు, మండల సిఐటియు మండల అధ్యక్షురాలు కాత్యాయని, సిఐటియు మండల కార్యదర్శి నాగేంద్ర, నాయకులు వర్కర్స్, హెల్పర్స్, తదితరులు పాల్గొన్నారు

పెద్దవడుగూరు : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీలు గురువారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దస్తగిరి, సిఐటియు నాయకులు ఉమాదేవి, నాగజ్యోతి, భాగ్యలక్ష్మి, ప్రమీల, రమాదేవి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

గుత్తి : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గుత్తిలో ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు ఎం.మల్లేష్, నాయకులు సి.రమేష్, యు.మల్లికార్జున, ఎపి అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు నాయకురాళ్లు కళ్యాణి, పార్వతి, శోభ, గంగా, అరుణ, రత్న, రామాంజనమ్మ, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నవీన్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గంలో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

గుత్తిలో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

బెలుగుప్ప : మండలంలోని అంగన్వాడీలు గురువారం తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్లు మారుతమ్మ, చంద్రకళ, అరుణ, శారదమ్మ, ప్రభావతి, సుధ, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

తాడిపత్రి : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం తాడిపత్రిలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు శంకరమ్మ, ప్రాజెక్టు కోశాధికారి భాగ్యలక్ష్మి, కెవిపిఎస్ నాయకులు రామ్మోహన్, సిఐటియు నాయకులు నరసింహారెడ్డి, ఉమా గౌడ్, అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

యాడికి : మండల కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద అంగన్వాడీలు గురువారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి ప్రాజెక్టు యూనియన్ కార్యదర్శి మహాలక్ష్మి, సిఐటియు నాయకులు బషీర్‌అహ్మద్, మోహన్, సెక్టార్ లీడర్లు లక్ష్మీదేవి, పార్వతమ్మ, జీనత్, రాజ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

బెలుగుప్ప : మండల కేంద్రంలోని తహశీల్దార్ వద్ద అంగన్వాడీ కార్యకర్తలు గురువారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టారు లీటర్లు మారుతమ్మ, చంద్రకళ, అరుణ, శారదమ్మ, ప్రభావతి, సుధ, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీని కాపాడాలని ర్యాలీ

నార్పల : తెలుగు రాష్ట్రాల్లో పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సేవలు అందిస్తున్న ఆర్టీసీ ప్రాణం కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్‌ను పునరుద్ధరించాలని కోరుతూ దుర్గం గ్రామ ఆర్టీసీ మహిళా సంఘాల సభ్యులు మండల కేంద్రంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ అరుణకుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాకే రామాంజనేయులు, ప్రభుదాసు, అమీర్‌బాషా, పెద్దక్క, పార్వతి, కుళ్లాయమ్మ, వెంకటమ్మ, నాగలక్ష్మి, అంజనమ్మ, కాటమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎస్.గూడూరులో నాకాబందీ

పుట్లూరు : మండల పరిధిలోని ఎస్.గూడూరు గ్రామంలో సిఐ సత్యబాబు ఆధ్వర్యంలో గురువారం తెల్లవారుజామున పోలీసులు నాకాబందీ నిర్వహించారు. ఇందులో భాగంగా రౌడీషీటర్లు, ఫ్యాక్షన్ లీడర్ల ఇళ్లు, కట్టుదొడ్లను పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి గొడవ జోలికి వెళ్లకుండా ప్రశాంతంగా జీవించాలని సూచించారు. అలాకాకుండా గొడవలకు వెళ్తే మీతోపాటు మీ పిల్లల జీవితాలు నాశనం అవుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎస్ఐ రామాంజనేయరెడ్డి, ట్రైనింగ్ ఎస్ఐ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం

ఉరవకొండ : ఉత్తమ అవార్డు గ్రహీత పి.రాధికను ఉరవకొండ డివిజన్ ఎడిఎ సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎడిఎ సత్యనారాయణ మాట్లాడుతూ మండల పరిధిలోని పెద్దముష్టూరు గ్రామంలో అగ్రికల్చర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పి.రాధిక రైతులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించినందుకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్‌తో అవార్డు అందుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో విడపనకల్, కూడేరు, గుంతకలు మండల వ్యవసాయ అధికారులు పెన్నయ్య, శుభకర్, లీన, రైతు సేవాకేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మంచిరెడ్డి శివరామ్ మృతికి నివాళి

అనంతపురం : మంచిరెడ్డి శివరామ్ జిడ్డు కృష్ణమూర్తి సిద్ధాంతవేత్త మృతికి పలువురు నివాళులర్పించారు. నిరాడంబర జీవిగా, అనేక తాత్వాక గ్రంథాల రచయితగా ప్రత్యామ్నాయ విద్యపై నిరంతరం ప్రసంగాలు చేసిన మహనీయుడు అని పలువురు అన్నారు. అంతేగాకుండా అనంతపురంలో కెఎం రాయుడు, బోస్, రఘుబాబు, బండి నారాయణస్వామి, చిలుకూరి దేవిపుత్ర వంటి రచయితలకు వెన్నుదన్నుగా నిలిచారని గుర్తు చేశారు. తాను ఆధునిక సాహిత్య విమర్శకుడుగా ఎదగడంలో ఆయన మార్గదర్శకుడు అని ప్రముఖ సాహితీవేత్త రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. నెల క్రితమే తాను రచించిన 'విమర్శాభ్యుదయం' అనే పుస్తకాన్ని రాచపాలెం ఆయనకు అంకితం చేశారు.

వృద్ధాశ్రమానికి వస్తువులు వితరణ

అనంతపురం సిటీ : మనిషి జీవితంలో వద్ధాప్యం అనేది ఒక భాగం అని ఆ వద్ధాప్యాన్ని ఆనందంగా గడపాల్సిన అవసరం ఎంతైనా ఉందని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ అన్నారు. ఇటీవల మృతిచెందిన ఆధ్యాత్మికవేత్తలు మనిభూషణ్ జ్ఞాపకార్థం యుఎస్ఎలో ఉన్న ఆయన కుమారుడు వేణు ఇందుకు ఆర్థికసాయం చేసినట్లు సాయిట్రస్టు అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ రాఘవేంద్ర, విజయభాస్కర్, సుధాకర్, ఫణి, తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో తిమ్మప్ప ఆలయం అభివృద్ధి

కళ్యాణదుర్గం రూరల్ : గ్రామస్తుల అందరి సహకారంలో మండలంలోని విట్లంపల్లి గ్రామంలో కొండపై వెలసిన తిమ్మప్ప స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు హామీ ఇచ్చారు. గురువారం తిమ్మప్ప స్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఛైర్మన్‌గా వి.అదెప్ప, సభ్యులుగా కొలకనూరి సుధాకర్, కురుబ రామచంద్రప్ప, పంచాంగం మంజునాథ్, ముత్రాసి నాగమణి, కురుబ కొమురక్క, హరిజన ధనుంజయ, ఎక్స్ ఆఫీసియో సభ్యులుగా పూజారి దొనప్పతో దేవాదాయ అధికారుల ప్రమాణస్వీకారం చేయించారు. ముందుగా ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంలో ఆలయానికి మెట్లమార్గంతోపాటు అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

జ్యోతి స్కూల్ అనుమతులు రద్దు చేయాలి

ఉరవకొండ : కాసులకు కక్కుర్తిపడి రేకులషెడ్డులో నడుపుతున్న జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు అనుమతులు రద్దు చేయాలని ఎఐఎఫ్‌డిఎస్ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి సిద్ధు డిమాండ్ చేశారు. గురువారం ఎఐఎఫ్‌డిఎస్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి ఈశ్వరప్పకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నందు, ఉరవకొండ మండల నాయకులు తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

వినాయక ప్రతిమల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

నార్పల : వినాయక చవితి ఉత్సవాల్లో ప్రతిమలను ఏర్పాటు చేయాలనుకునే వారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఎస్ఐ సాగర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రహదారులకు అడ్డంగా మండపాలు ఏర్పాటు చేయరాదన్నారు. ప్రతిమల వద్ద రాత్రిళ్లు కాపలా ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ శాఖ అనుమతి కూడా తీసుకోవాలన్నారు. ఎక్కడ నిమజ్జనం చేసే ప్రదేశంతోపాటు తేదీలను పోలీసులకు తెలియజేయాలన్నారు.

నూతన బార్ పాలసీపై అవగాహన

గుత్తి : మున్సిపాలిటీకి కేటాయించిన బార్‌కు సంబంధించి ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఉప కమిషనర్ పి.నాగమద్దయ్య లైసెన్స్‌దారులు, ఔత్సాహికులకు గురువారం స్థానిక ఎక్సైజ్‌స్టేషన్‌లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేలం పద్ధతి కాకుండా లాటరీ డ్రా ద్వారా బార్‌ను కేటాయిస్తామన్నారు. ఈనెల 26 తేదీలోపు బార్ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతపురంలోని జెడ్పీ సమావేశమ భవనంలో లాటరీ డ్రా పక్రియ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారి బి.రామమోహన్‌రెడ్డి, సిఐ కె.ఉమాదేవి, ఎస్ఐ అస్లాంబేగ్, తదితరులు పాల్గొన్నారు.

23న చక్కెర వేలం

నార్పల : మండల పరిధిలోని గూగూడు కుళ్లాయిస్వామి ఆలయ ఆవరణలో ఈనెల 23వతేదీన శనివారం 5వేల కిలోల చక్కెరను వేలం వేయనన్నట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి సాకేతపురం శోభ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనాలనుకు వారు రూ.20వేల డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని కోరారు.

జాతీయ వృద్ధుల దినోత్సవం

గుత్తి : పట్టణంలోని పెన్షనర్ల భవనంలో గురువారం జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని ఎపి రాష్ట్ర పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా విశ్రాంత ఉద్యోగులు కేకును కట్ చేసి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఎపి రాష్ట్ర పెన్షనర్ల సంఘం అదనపు కార్యదర్శి జెన్నే కుళ్లాయిబాబు, కార్యదర్శి కె.రామ్మోహన్, నాయకులు పక్రుద్దీన్, మేరీ సులోచన, మేరీ ఎలిజిబెత్, షేక్షావలి, నారాయణరెడ్డి, హుస్సేన్ అహ్మద్, చెన్నారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, నారాయణ శెట్టి, శ్యామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

బ్రహ్మసముద్రం : మండల కేంద్రంతోపాటు తిప్పయ్యదొడ్డి, గుండిగానిపల్లి, వేపులపర్తి, తదితర గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలను కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు గురువారం పరిశీలించారు. ఇందులో భాగంగా ఆయా పంటల్లో సస్యరక్షణ పద్ధతులను వివరించారు. ముఖ్యంగా మొక్కజొన్నలో పోషక లోపాలు కనిపించడంతో యూరియా, పొటాష్‌ను వేయాలని సూచించారు. అలాగే కందిలో ఎండు తెగులు వచ్చే అవకాశం ఉన్నందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీటితోపాటు ఆయా పంటలకు వ్యాపించే తెగుళ్లు, నివారణపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కెవికె ప్రధాన శాస్త్రవేత్త చంద్రాయుడు, సేద్య విభాగ శాస్త్రవేత్త మల్లికార్జున, సహాయ వ్యవసాయ సంచాలకులు యల్లప్ప, మండల వ్యవసాయ విస్తరణ అధికారి నందకిరణ్, వ్యవసాయ అధికారి గోపాల్, సహాయకులు లిఖిత, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మట్కాబీటర్ అరెస్టు

యాడికి : మట్కా రాస్తున్న మండల కేంద్రంలోని మఠం వీధికి చెందిన పూల ఖాదర్‌బాషాను అరెస్టు చేసి రూ.7,200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ ఈరన్న తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు పక్కాగా అందిన సమాచారం మేరకు నిందితుడిని అదుపులోకి తీసుకుని నగదుతోపాటు మట్కా చీటీలను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు.

వైభవంగా రంగనాథుడి కళ్యాణం

ప్రజాశక్తి-గుత్తి

శ్రావణమాసాన్ని పురస్కరించుకుని మండలంలోని తొండపాడు గ్రామంలో వెలసిన బొలికొండ రంగనాథస్వామి ఆలయంలో మాణిక్య రంగనాథస్వామి కల్యాణం గురువారం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా ఆలయ అర్చకుడు మురళి వేకువ జాము నుంచి స్వామికి అభిషేకాలు, మహ మంగళహారతి, అర్చన, సంప్రోక్షణ, హోమాలు, ప్రత్యేక పూజలు చేశారు. బెంగళూరు నుంచి తెచ్చిన రంగ రంగుల పూలతో ఆలయాన్ని, కల్యాణకట్టను ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ఆలయ ఆవరణలో అశేష భక్తుల సమక్షంలో మంగళ వాయిద్యాల నడుమ శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథుడికి కల్యాణం జరిపించారు. అర్చకులు వేద మంత్రాలతో కల్యాణం జరిపించగా భక్తులు ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాణిక్య రంగనాథ స్వామి ఆలయ ధర్మకర్త మాకం శ్రీకాంత్, అధ్యక్షుడు జివి.రామన్,నాయకులు రామ రంగయ్య, నాగ వెంకట్,సుదర్శన్, శ్రీహరి కుమార్, మంజునాథ్, ముత్యాల తిరుపాల రంగయ్య, శేఖర్, రంగస్వామి, గుత్తి, యాడికి, తాడిపత్రి, అనంతపురం, గుంతకల్లు, నంద్యాల జిల్లా డోన్, ప్యాపిలి మండలాలకు చెందిన ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.


రంగనాథస్వామి కళ్యాణం చేస్తున్న అర్చకులు

ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు

ప్రజాశక్తి-పెద్దపప్పూరు

రెండు కిడ్నీలు కోల్పోయి చికిత్సకు డబ్బులు లేక ఆపన్నహస్తం కోసం ఓ బాధిత కుటుంబ ఎదురుచూస్తోంది. మండల కేంద్రంలోని ఎస్‌సి కాలనీకి చెందిన కొంగోళ్ల భాస్కర్‌కు రెండు కిడ్నీలు పాడయ్యాయి. దీంతో ఆయన భార్య ఓ కిడ్నీ దానం చేయడంతో అందుకు సుమారు రూ.20లక్షల వరకూ ఖర్చు అయింది. అయితే ఇప్పుడు మళ్లీ ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారు. ఇందుకోసం సుమారు రూ.5లక్షలకు పైగా ఖర్చు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. అంత ఖర్చు పెట్టుకునే స్థోమత లేక భాస్కర్ కుటుంబం ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తోంది. దాతలు ఎవరైనా ఉంటే సాయం చేయాలని భాస్కర్ కుటుంబం కోరుతోంది.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భాస్కర్

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE: TADIPATRI
O.S NO:171/2024

Between:
Vennapoosa Siva Sankar Reddy, S/O. Lakshmi Narayana Reddy, #3/572, Krishnapuram 2nd Road, Tadipatri, Anantapur District. **...Plaintiff**
AND
Bandi Rama Krishna S/o Peddanna, #3-11, Muchukota Village, Tadipatri Mandal, Ananthapur District **...Defendant**

Summons to the Defendant
Plaintiff herein filed the above suit against you in the said Hon'ble Court for recovery of the suit amount of Rs. 3,45,000-00. The suit stands posted to 08-09-2025 for your appearance. Please take notice and that you have to appear either in person or through an Advocate on 08-09-2025 at 10.30 AM before the said court. If you fail to appear on that day the matter will be decided in your absence.

M.KRISHNA MOHAN, B.A.B.L,
K.MADHU VEENA, M.B.A., L.L.B.,
Advocates for Plaintiff, Tadipatri

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE: TADIPATRI
O.S NO:168/2024

Between:
State Bank of India, Main Branch, Tadipatri.Rep. by its Chief Manager. **...Plaintiff**
AND
Smt.Guguti Pullanna, W/o G.Ramanna, Komatikuntla Village, Putlur Mandal, Anantapur Dist. **...Defendant**

Summons to the Defendant
Plaintiff herein filed the above suit against you in the said Hon'ble Court for recovery of the suit amount of Rs. 1,02,253-00. The suit stands posted to 08-09-2025 for your appearance. Please take notice and that you have to appear either in person or through an Advocate on 08-09-2025 at 10.30 AM before the said court. If you fail to appear on that day the matter will be decided in your absence.

M.KRISHNA MOHAN, B.A.B.L,
K.MADHU VEENA, M.B.A., L.L.B.,
Advocates for Plaintiff, Tadipatri

ప్రపంచ వ్యాపారవేత్తల దినోత్సవం

అనంతపురం : నగరంలోని ఎస్‌వి డిగ్రీ, పిజి కళాశాలలో కామర్స్, మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాపారవేత్తల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రజామాచ్ గ్లోబల్ ప్రయివేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు ఎ.నవీన్‌చంద్ర తన జీవితానుభవాలను పంచుకుంటూ వ్యాపారవేత్తగా ఎదగాలంటే అవసరమైన సాహసం, కొత్త ఆలోచనలు, మార్కెట్ విశ్లేషణ, సామాజిక బాధ్యతలపై వివరణాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ఛైర్మన్ సి.చక్రధరరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌వి ప్రసాద్, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎ.శ్రీనాథ్, కామర్స్, మేనేజ్‌మెంట్ విభాగాధిపతి టి.నాగలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశ ప్రగతికి తోడ్పడాలి

జెఎన్‌టియు వైస్ ఛాన్స్‌లర్ సుదర్శన్‌రావు

ప్రజాశక్తి-అనంతపురం

దేశంలోని ఉన్నత యూనివర్సిటీలు అందిస్తున్న అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకుని దేశ ప్రగతికి తోడ్పాడు అందించాలని జెఎన్‌టియు వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ హెచ్.సుదర్శన్‌రావు పిలుపునిచ్చారు. గురువారం ఎస్‌కెయు సమీపంలోని అనంతలక్ష్మి ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులను ఉద్దేశించి ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆయన మాట్లాడుతూ 73 శాతం మంది ఐఐటీ చదివిన గ్రాడ్యుయేట్స్ విదేశాలకు వెళ్లిపోతున్నారన్నారు. అయితే ఇటీవల టీసీఎస్ కంపెనీ 12 వేల మందిని తీసివేసిందని, సరైన నైపుణ్యం లేకపోవడమే ఇందుకు కారణం అన్నారు. అనంతలక్ష్మి ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ అనంతరాములు మాట్లాడుతూ ఇటీవల ఒక సర్వేలో 73 శాతం మంది ఐఐటీ చదివిన గ్రాడ్యుయేట్స్ విదేశాలకు, విదేశీ కంపెనీల్లో ఉద్యోగాలు చేస్తున్నట్లు తేలిందన్నారు. కేవలం 12 శాతం మంది మాత్రమే దేశంలో పని చేస్తూ దేశ అభివృద్ధికి దోహదపడుతున్నారన్నారు. ఇకపోతే ఐఐటి రాని విద్యార్థులు ఆందోళన చెందకుండా యూనివర్సిటీ పరిధిలో ఉన్న గొప్ప గొప్ప కళాశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందులో అనంతలక్ష్మి ఇంజినీరింగ్ కళాశాల ఒకటన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రమేష్‌నాయుడు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సురేంద్రనాయుడు, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెఎన్‌టియు వైస్‌ఛాన్స్‌లర్ సుదర్శన్‌రావు

పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య పెంచాలి

మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణ జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచి పనిభారం తగ్గించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని వేణు గోపాలస్వామి గుడి ఆవరణలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఉన్న జనాభాకు సరిపడా కార్మికుల సంఖ్య లేకపోవడం వల్ల ప్రస్తుతం ఉన్న కార్మికులపై పని భారం పడుతోందన్నారు. తక్షణమే పాలకులు అధికారులు కార్మికుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని కోరారు. అలాగే పనిముట్లు అందించాలని, మరణించిన కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగాన్ని తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా బి.మల్లికార్జున, అధ్యక్షులుగా హెచ్.నాగరాజు, ఉపాధ్యక్షులుగా వన్నూరప్ప, రమేష్, మైలారి, ప్రధాన కార్యదర్శిగా హెచ్.రాము, సహాయ కార్యదర్శులుగా హెచ్.తిప్పేస్వామి, మల్లేష్, కమిటీ సభ్యులుగా అల్లాబకాష్, ఆదిలక్ష్మి, అజీజ్, వన్నూరమ్మ, షాహీరాబీ, గంగమ్మ, దుర్గమ్మ, శివమ్మ, గోపాల్, సిద్దలింగ, నరసింహులు, అశోక్, ఎన్ విజయ్, ఎం.విజయకుమార్, ఎం.శీనను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున, పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న ఎటిఎం నాగరాజు

సింగిల్‌విండో ఛైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-యల్లనూరు

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్‌విండో సొసైటీ) ఛైర్మన్‌గా తరిగోపుల అనిల్‌కుమార్, డైరెక్టర్లు సుబ్బారాయుడు, రామన్న గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈమేరకు వారికితో డిసిఎంఎస్ అధికారులు ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి హిందూపురం ఎంపి పార్థసారధి, ఎమ్మెల్యే బండారు శ్రావణి, ఎడిసిసి బ్యాంకు ఛైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, డిసిఎంఎస్ ఛైర్మన్ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్‌తోపాటు డైరెక్టర్లు నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ బ్యాంకు రుణాలు, ఎరువులు, తదితర అంశాల్లో వివక్ష లేకుండా సాయం చేయాలన్నారు. అనంతరం సింగిల్‌విండో ఛైర్మన్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యేతోపాటు ఎడిసిసి బ్యాంకు ఛైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతులకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న సింగిల్‌విండో అధ్యక్షుడు అనిల్‌కుమార్

కాంట్రాక్టు జెఎల్‌ఎంకు అవార్డు ప్రదానం

ప్రశంసాపత్రం, మొమెంటో అందుకుంటున్న జెఎల్‌ఎం వీరబద్రి

గుంతకల్లు : విద్యుత్ శాఖలో 20 ఏళ్లుగా కాంట్రాక్టు ఉద్యోగిగా పని చేస్తున్న జూనియర్ లైన్‌మెన్ వీరబద్రికి డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎస్.నాగేంద్ర గురువారం అవార్డుతోపాటు ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిఇఇ మాట్లాడుతూ విద్యుత్ శాఖలో గత 20 ఏళ్లుగా పోల్ టు పోల్ కాంట్రాక్టు ఉద్యోగిగా వీరబద్రి పని చేస్తున్నారన్నారు. ప్రస్తుతం జెఎల్‌ఎం ఉత్తమ సేవలు అందించినందుకు అవార్డును ప్రశంసాపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు పరిశీలన

గుంతకల్లు : పట్టణంలోని మదీనా మసీదు ప్రాంతంలో ఇంటర్‌మెంట్ విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు విద్యుత్తు శాఖ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎస్.నాగేంద్ర క్షేత్రస్థాయిలో గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖ డి1, డి2 పరిధిలోని అన్నివార్డుల్లో శిథిలావస్థలో ఉన్న, ఎత్తు తక్కువగా ఉన్న, ఎక్కువ దూరంగా పోల్ నుంచి మరో పోల్ దూరంగా ఉన్నవాటిని గుర్తించి వాటి స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నామన్నారు. ఇప్పటికే అసిస్టెంటు ఇంజనీర్లు, లైన్ మెన్లు ఎన్ని స్తంభాలు అవసరం అవుతాయన్నాది అంచనాలు వేశారన్నారు. వాటిని తాను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తున్నానని చెప్పారు.


పరిశీలిస్తున్న అధికారులు

తొలగించిన పింఛన్లను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-పుట్లూరు

విచారణ పేరుతో అర్హులవి తొలగించిన పింఛన్లను తిరిగి పునరుద్ధరించాలని సిపిఎం మండల కార్యదర్శి సూరి డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయం ముందు వికలాంగులతో కలిసి నిరన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విచారణ పేరుతో వికలాంగత్వ శాతం తగ్గించి పింఛన్లను తొలగించడం బాధాకరమన్నారు. గతంలో పరిశీలనకు వచ్చిన వైద్యులు ఎలాంటి పరీక్ష చేయకుండా వికలత్వ శాతాన్ని నిర్ణయించడమే ఇందుకు కారణమని ఆరోపించారు. అర్హులకు కూడా పింఛన్లు తొలగిస్తున్నామని నోటీసులు పంపడం బాధాకరమన్నారు. పింఛన్లు తీసివేస్తే చాలామంది ఆత్మహత్యలు కూడా చేసుకునే అవకాశం ఉందని వికలాంగులు వాపోయారు. వెంటనే ప్రభుత్వ, ఉన్నతాధికారులు స్పందించి తొలగించిన పింఛన్లను పునరుద్ధరించాలని, లేనిపక్షంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్దయ్య, నాగేంద్ర, బాధ్యులు ఎం.కేశవరెడ్డి, నల్లమ్మ, లీలావతి, వసుంధర, కళావతి, మహేశ్వరి, మల్లయ్య, కిట్టయ్య, జయ, పెద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు, బాధితులు